క్లుప్తంగా

గడ్డివామి దగ్ధం

కల్లూరు : మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఆదివారం అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన నాగేశ్వర్‌రెడ్డి పశువుల కోసం గడ్డివామి వేసుకున్నాడు. ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని వామి పూర్తిగా కాలిపోయింది. విషయం తెలిసిన వెంటనే కర్నూలు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని నీళ్లు చల్లి మంటలను అదుపు చేశారు.

జాగ్రత్తలతో ప్రమాదాల నివారణ



కరపత్రాలను విడుదల చేస్తున్న సీఐ మన్సురుద్దీన్, ఫైర్ సిబ్బంది

కోడుమూరు రూరల్ : చిన్న చిన్న జాగ్రత్తలతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని కోడుమూరు అగ్నిమాపక కేంద్రం ఎస్‌ఐ మహబూబ్ దౌలత్ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక అగ్నిమాపక కేంద్రం సిబ్బంది కోడుమూరు సీఐ మన్సురుద్దీన్ చేతుల మీదుగా కరపత్రాలను విడుదల చేశారు. అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ

కోడుమూరు రూరల్: మండలంలోని పులకుర్తిలో విద్యుత్ స్తంభంపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందిన జూనియర్ లైన్‌మెన్ మహేశ్వర ఆచారి కుటుంబ సభ్యులను కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఆదిమూలపు సతీష్ ఆదివారం కోడుమూరులో పరామర్శించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్దకు వెళ్లి లైన్‌మెన్ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. జెడ్పీటీసీ రఘునాథ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, కృష్ణాపురం సర్పంచు శ్రీనివాసరెడ్డి, మాజీ ఉపసర్పంచు ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



కవాతు చేస్తున్న పోలీసులు

కల్లూరు: ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఉలిందకొండ ఎస్‌ఐ నరేష్ అన్నారు. ఆదివారం పోలీసు స్టేషన్ పరిధిలోని కొలంపల్లి తండా, ఎర్రకత్వ, యాపర్లపాడు, ఉలిందకొండ గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు హుండీ కానుకల లెక్కింపు

గూడూరు రూరల్: మండలంలోని కె.నాగలాపురం సుంకులా పరమేశ్వరీ దేవి ఆలయంలో భక్తులు సమర్పించిన హుండీ కానుకలను సోమవారం లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నరసయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. దేవాలయంలోని హుండీలను చైర్మన్ ఉమామహేశ్వరమ్మ, కమిటీ సభ్యులు, పోలీసు అధికారులు, గ్రామ పెద్దలు సమక్షంలో తెరచి బ్యాంకు అధికారులతో కలిసి లెక్కిస్తామని పేర్కొన్నారు.

మూల పెద్దమ్మ ఆలయంలో భక్తుల సందడి



మూలపెద్దమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

గడివేముల: కొలిచే వారికి కొంగుబంగారమై విరాజిల్లుతున్న గడివేముల మూలపెద్ద అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కుంకుమార్చన, ఆకుపూజ వంటి విశేషపూజలు జరిపించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చైర్మన్ తలారి చిన్నన్న, ఈఓ మోహన్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

'లంకమల దారుల్లో' పుస్తకావిష్కరణ

కర్నూలు కల్చరల్: ప్రముఖ రచయిత వివేక్ రాసిన 'లంకమల దారుల్లో' పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం సీక్యాంప్ టీజీవీ కళాక్షేత్రంలో జరిగింది. రిటైర్డ్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ నరాల చంద్రమోహన్‌రెడ్డి, సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కెంగార మోహన్, సాహితీ వేత్తలు చంద్రశేఖర కల్కూర, నాగారెడ్డి సుబ్బారెడ్డి, కాశీపురం సుబ్బారెడ్డి, నాగమణి పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కవులు, రచయితలు హరికిషన్, పుల్లారామాంజనేయులు, మారుతి, వెంకటేష్ పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌పై హత్యాయత్నం అమానుషం

- ఎన్నికల్లో ఎదుర్కొనలేక కుట్రపూరితమైన పనులు
- ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక ఇలాంటి చర్యలు
- కోట్ల హర్ష, ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్
- నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కాటసాని, కార్పొరేటర్లు, నాయకులు



మాట్లాడుతున్న కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్

కల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై శనివారం రాత్రి విజయవాడ సింగ్‌నగర్‌లో జరుగుతున్న మేమంతా సిద్ధం బస్సు యాత్రలో హత్యాయత్నం చేయడం అమానుషమని పాణ్యం కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కల్లూరు అర్బన్ పరిధిలోని పెద్దపాడు గ్రామంలో ఎమ్మెల్యే కాటసాని, కార్పొరేటర్లు, నాయకులు సీఎంపై హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. నల్ల బ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగు సిద్ధం సభలు విజయవంతం కావడం, అలాగే మార్చి 27న ప్రారంభమైన మేమంతా సిద్ధం బస్సు యాత్ర ప్రారంభమైన రోజు నుంచి ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక ప్రతిపక్ష నేతలు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంటే ప్రజలకు ఎంతో విశ్వాసం, నమ్మకం ఉందన్నారు. మూడు పార్టీలు కలసి కూటమిగా ఏర్పడి ఎన్ని కుతంత్రాలు, జిమ్మికులు చేసినా జగన్‌ను ఎదుర్కోలేకపోతున్నారని చెప్పారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలు, కళాశాల విద్యార్థులు వచ్చి ఎవరి ప్రమేయం లేకుండా వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలుపుతుండడం, ప్రజల్లో సీఎం జగన్‌కు ఉన్న అభిమానం, ఆదరణ చూసి కూటమి పార్టీల నేతలు ఓర్వలేకపోతున్నారన్నారు. సీఎంను ప్రజల్లో తిరగకుండా చేయాలనే ఉద్దేశంతోనే దాడి చేసినట్లు తెలుస్తోందన్నారు. ఎడమ కన్నుపై భాగంలో కాకుండా కణతకు తగిలింటే పరిస్థితి ఎలా ఉండేదోనని ఊహించుకుంటే చాలా బాధ కలుగుతుందన్నారు.

ప్రజల్లో భీతి కలిగించాలనే..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బస్సుయాత్రలో ప్రజలు, మహిళలు పూలతో, హారతులతో స్వాగతం పలుకుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. అది చూసి ఓర్వలేక, రాష్ట్రంలో అల్లర్లు సృష్టించి ప్రజల్లో భీతి కలిగించాలనే లక్ష్యంగా ఇలాంటి చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. నాయకుడికి ప్రజల్లో అభిమానం ఉంటే తప్ప సానుభూతితో ఎన్నికల్లో గెలవలేమన్నారు. 2004లో అలిపిరి ఘటనలో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఎలాంటి గాయాలు కాకున్నా చేయికి కట్టు కట్టుకుని సింపతి వస్తుందని ఎన్నికల ప్రచారం చేశారని, అయినా ఓటమి తప్పలేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేణుక పాల్గొన్నారు.

గూడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేయడం హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ గూడూరు నాయకులు అన్నారు. మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌లు పీఎన్ అస్లామ్, బోయ లక్ష్మన్న, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎల్.వెంకటేశ్వర్లు, నాయకులు బి.సుభాకర్ ఆదివారం విలేకరుల సమావేశంలో నిర్వహించి మాట్లాడారు.

సి.బెళగల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేసిన వారిని వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి సీఎంపై దాడిని ఖండించారు. ఆయన మాట్లాడుతూ జగనన్నకు ప్రజల నుంచి లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు చీకటి దాడులకు పాల్పడ్డాయని ఆరోపించారు. సర్పంచ్ పాండురంగన్న, ఉప సర్పంచ్ ఎస్ఎం ఇబ్రహీం, సింగల్‌విండో మాజీ చైర్మన్ సీబీ గోవిందరెడ్డి, మండల కార్యదర్శులు మహానంది, బాయికాటి మద్దిలేటి, ముందిరంటి వెంకటేష్, గోపాల్, రామకృష్ణ, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, శోభన్, కొత్తకోట శ్రీనివాసులు, ప్రభాకర్, ఈశ్వరయ్య, మిన్నెల్ల, సోముడు ఉన్నారు.



మాట్లాడుతున్న సోమశేఖర్‌రెడ్డి

జగన్‌పై దాడి పిరికిపంద చర్య

కోడుమూరు: విజయవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేయడం పిరికిపంద చర్య అని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ తీవ్రంగా ఖండించారు. దాడిని నిరసిస్తూ ఆదివారం కోడుమూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వారు విలేకర్లతో మాట్లాడుతూ మేమంతా సిద్ధం బస్సు యాత్రకు ప్రజల నుంచి వస్తున్న విశేష ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు తమ నాయకుడిపై దాడి చేయించారని ఆరోపించారు. ఘటనపై ఎన్నికల కమిషన్ విచారణ చేసి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జెడ్పీటీసీ రఘునాథ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచు ప్రవీణ్ కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్ నాయుడు, నాయకులు మల్లారెడ్డి, రాఘవేంద్ర, లింగన్న, సోమన్న, డిష్ రవి, లింగమూర్తి, వెంకటేష్, గుజురి వెంకటస్వామి, కర్ణ, మగ్బుల్, రఫీక్ ఉన్నారు.

సీఎం జగన్‌పై దాడి హేయమైన చర్య

ఓర్వకల్లు : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ నాయకులు రాళ్లతో దాడి చేయడం హేయమైన చర్య అని మార్కెట్ యార్డు చైర్మన్ మీదివేముల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఈ నెల 13న విజయవాడలో జరిగిన హింసాత్మక ఘటనను ఖండిస్తూ, ఆదివారం ఓర్వకల్లులో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ప్రభాకర్‌రెడ్డితో పాటు కాటసాని ఉమామహేశ్వరమ్మ మాట్లాడారు. ఎన్నికల ప్రచారం నిర్వహించడం రాజ్యాంగ హక్కని, ప్రచారాలకు అంతరాయం కల్గించడం నీచరాజకీయం అన్నారు. జగన్ చేపట్టిన మేము సిద్ధం బస్సు యాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి జీర్ణించుకోలేకనే టీడీపీ వారు అల్లరి మూకలతో దాడులకు తెగబడ్డారని ఆరోపించారు.

దుష్ప్రచారం చేయడం మంచిదికాదు

నిత్యం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిపై టీడీపీ వారు దుష్ప్రచారం చేయడం మంచిదికాదని ఉమామహేశ్వరమ్మ అన్నారు. జగన్‌పై దాడి చేయించి, గజమాల వేయడంతోనే గాయపడ్డాడని టీడీపీ నేతలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గోరుకల్లు రిజర్వాయర్‌ను చంద్రబాబునాయుడు హయాంలో నిర్మించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. అసలు ఆ ప్రాజెక్టును తెచ్చింది కాటసాని రాంభూపాల్‌రెడ్డేనన్నారు. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంజూరు చేయగా..వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయంలో పూర్తి చేయడం జరిగిందని స్పష్టం చేశారు. సమావేశంలో ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, సర్పంచు నాగేశ్వరమ్మ, జేసీఎస్ మండల కన్వీనర్ లోటర్‌బాషా, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చెన్నారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రభాకరరెడ్డి, ఉమామహేశ్వరమ్మ

ప్రజాక్షేత్రంలో గెలవలేకనే సీఎంపై హత్యాయత్నం



సూర్యనారాయణ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ

పాణ్యం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన మేమంతా సిద్ధం బస్సుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, అది చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆయనపై హత్యాయత్నం చేయించారని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సద్దల సూర్యనారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో అధికారి పార్టీ , ప్రతిపక్షాలు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకోవడం సహజమన్నారు. అయితే కూటమి పేరుతో అధికారం కోసం వెంపర్లాడుతన్న ప్రతిపక్షాలు స్థాయి మించి విమర్శలు చేయడమే కాక, సీఎం వైఎస్ జగన్‌కు వస్తున్న ప్రజాధరణ చూసి ఓర్వలేక దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి చేయడం చంద్రబాబుకు వెన్నతోపెట్టిన విద్య అని, ఆయన్ను ప్రజలు నమ్మరన్నారు. చంద్రబాబు సొంత మామనే పొట్టనపెట్టుకున్న విషయం అందరికీ తెలిసిందేనని మండల సచివాలయాల కన్వీనర్ జి. సుమంత్‌రెడ్డి అన్నారు. దాడులు చేయించడం సిగ్గు చేటన్నారు.

ఎన్ని కూటములు వచ్చినా మళ్లీ జగనే సీఎం



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: ఎన్నికల్లో ఎన్ని పార్టీలు జత కట్టి వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే మరోసారి ముఖ్యమంత్రి కావడం తథ్యమని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కల్లూరు అర్బన్ 36వ వార్డులోని పెద్దపాడు, ఎ.నాగలాపురం , అలాగే నెరవాడ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలను మోసం చేసేందుకు చంద్రబాబు కూటమి కట్టారన్నారు. వైఎస్సార్‌సీపీ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిందని, నవరత్నాల పథకాల వల్ల పేదల జీవితాలు బాగుపడ్డాయన్నారు. అర్హతే ప్రమాణికంగా తీసుకుని కులమతాలు, రాజకీయాలు, వర్గాలు, పార్టీలకు అతీతంగా పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. గత టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీ సిఫారస్సులతో పాటు నాయకుల అండదండలు ఉంటేనే పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేవని గుర్తు చేశారు. గత టీడీపీ పాలనకు ఈ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన పాలనకు తేడాను గమనించాలన్నారు. పాణ్యం ఎమ్మెల్యేగా మరోసారి తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత పురోభివృద్ధిలోకి తీసుకువెళ్తానన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేణుక, నెరవాడ సర్పంచ్ మధన్ గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధిలో ఏపీ దేశానికే ఆదర్శం

కర్నూలు (సిటీ) : సంక్షేమ పథకాలు, అభివృద్ధిలో రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ పేర్కొన్నారు. ఆదివారం కర్నూలు రూరల్ మండల పరిధిలోని ఈ.తాండ్రపాడు గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా 58 నెలల్లో జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల గురించి, చేసిన మేలు గురించి, గతంలో టీడీపీ ప్రజలను ఎలా మోసిందో వివరించారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, రానున్న ఎన్నికల్లో కోడుమూరు నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ గెలుపొంది హ్యాట్రిక్ విజయం నమోదు చేయబోతుందని చెప్పారు. జగనన్న నిర్వహించిన సిద్ధం సభలు విజయవంతం కావడం, మేమంతా సిద్ధం పేరుతో చేపట్టిన బస్సు యాత్రకు జనాల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక విజయవాడలో ప్రతిపక్ష పార్టీ జగనన్నపై దాడులకు తెగబడిందని మండిపడ్డారు. ఎన్నికల కమిషన్ స్పందించి సీఎంకు భద్రత పెంచడంతో పాటు, దాడులకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థిగా డా.ఆదిమూలపు సతీష్‌కు, ఎంపీ అభ్యర్థిగా బీవై రామయ్య గెలిపించాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ ప్రసన్న కుమార్, పార్టీ మండల కన్వీనర్ మహబూబ్ బాషా, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు డి.వాసు, వైస్ ఎంపీపీ నెహిమియ, సర్పంచులు శ్రీనివాసులు, విద్యాసాగర్, మాజీ ఎంపీటీసీ చిన్నలక్ష్మన్న, గార్గేయపురం సింగిల్ విండో చైర్మన్ వినయ్‌కుమార్ రెడ్డి, ఎంపీటీసీలు రామనాథ్‌రెడ్డి, హనుమంతు, ఎల్లమ్మ ఆలయం ట్రస్టు బోర్డు చైర్మన్ మహేష్ రెడ్డి, పసుపుల సింగిల్ విండో చైర్మన్ శేషిరెడ్డి, పార్టీ ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి ప్రసాద్, మోహన్‌బాబు, బొజ్జన్న, ఆదాము, పి.రుద్రవరం వెంకటేష్, రేమట సంపత్‌కుమార్, స్థానిక నాయకులు బోయ వెంకటేష్, భాస్కర్, జయరాం, మహిళ విభాగం నాయకురాలు దానమ్మ, ఉల్చాల రామ్మోహన్ రెడ్డి, దావీద్,, ప్రభుదాసు, గొందిపర్ల గోపాల్ పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం.మణిగాంధీ

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న డాక్టర్ ఆదిమూలపు సతీష్, కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి



బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా కల్లూరులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఈ ఐదేళ్ల పాలనలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని వర్గాల వారికి అవకాశం కల్పించారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రేణుక, మహిళ విభాగం జోనల్ ఇన్‌చార్జ్ ('కార్పొరేటర్) గాజుల శ్వేతారెడ్డి, కార్పొరేటర్లు నరసింహులు, సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, శ్రీనివాసులు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు నివాళి

కర్నూలు సిటీ: అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆదివారం వైఎస్సార్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కూడా చైర్మెన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అంబేడ్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దామని, ఆ దిశగానే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో 40వ వార్డు కార్పొరేటర్ విక్రమ సింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, గుడూరు పట్టణ కన్వీనర్ అబేల్, వైఎస్సార్‌సీపీ సహాయ కార్యదర్శి బోయ వెంకటేష్, వీరారెడ్డి, ఆదాము, ఇర్షాద్, ఖాజాబీ, రాము తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలి

సి బెళగల్: ప్రతి ఒక్కరూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని ఈఓఆర్డీ సందీప్ అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని సి.బెళగల్, పోలకల్, కొండాపురం గ్రామాల్లో జయంతిని నిర్వహించారు.స్థానిక బస్టాండ్ ఆవరణలో అంబేడ్కర్ జయంతి విగ్రహానికి సర్పంచ్ పాండురంగన్న, కర్నూలు మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్ఎం బాషా, ఉపసర్పంచ్ ఎస్‌ఐ ఇబ్రహీం నివాళులర్పించారు.

గూడూరు: పట్టణంలో ఆదివారం అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. సంజీవయ్య నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి మాల యువసేన అధ్యక్షుడు గిడ్డయ్య ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, మాల యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేష్ , జెడ్పీటీసీ మాజీ మెంబర్ ఎల్.వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు.

కోడుమూరు రూరల్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా.బీఆర్.అంబేడ్కర్ అని వక్తలు పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం కోడుమూరులోని ఆర్‌టీసీ బస్టాండ్ సర్కిల్ లోనున్న అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ, ఉద్యోగ, ప్రజా సంఘాల నాయకులు పూలమాలలుళ వేసి నివాళులర్పించారు. సర్పంచు భాగ్యరత్న, సెబ్ సీఐ రామాంజనేయులు, భారతి సిమెంట్ జిల్లా డిస్ట్రిబ్యూటర్ ఎద్దుల మహేశ్వరరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య పాల్గొన్నారు.

పాణ్యం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. స్థానిక ఎస్సీ కాలనీ నుంచి యువకులు బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు.



గూడూరులో నివాళులర్పిస్తున్న నాయకులు



కోడుమూరులో..



పాణ్యంలో..

జగనన్నతోనే సంక్షేమ పాలన

ఓర్వకల్లు : జగనన్న ప్రభుత్వంతోనే సంక్షేమ పాలన సాధ్యమవుతుందని స్థానిక ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ అన్నారు. ఆదివారం మండలంలోని ఓర్వకల్లు, పూడిచెర్ల గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉమామహేశ్వరమ్మకు ఆయా గ్రామాలలో మహిళలు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరుపున పోటీచేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మనందరెడ్డి ఫ్యాన్ గుర్తులపై ఓట్లు వేసి, అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీడీపీ వారు చేస్తున్న ఆచరణ సాధ్యంకాని హామీలకు మోసపోకుండా, ఐదేళ్ల జగనన్న పాలనలో అందిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని గమనించాలని కోరారు. పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీని గెలుపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ తిప్పన్న, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, జేసీఎస్ మండల కన్వీనర్ లోటర్‌బాషా, సర్పంచులు నాగేశ్వరమ్మ, పుల్లా లలితమ్మ, ఎంపీటీసీ సభ్యులు షాకిరున్నీషా, లక్ష్మిదేవి, నాయకులు శంకర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మీనిగ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఓర్వకల్లులో ప్రచారం నిర్వహిస్తున్న ఉమామహేశ్వరమ్మ

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

కర్నూలు సిటీ: కోడుమూరు నియోజకవర్గంలోని కర్నూలు రూరల్ మండలం సుంకేసుల గ్రామంలో టీడీపీకి చెందిన సుమారు వంద కుటుంబాలకు చెందిన 250 మందికి పైగా ఆదివారం గ్రామానికి చెందిన వీరారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఆదిమూలపు సతీష్, కుడా చైర్మెన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన మాట్లాడుతూ ఎప్పుడు లేని విధంగా జగనన్న సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అందుకే పార్టీలో చేరినట్లు చెప్పారు. రాఘవేంద్రరెడ్డి, సమరసింహారెడ్డి, బెస్త ఈరన్న, బగ్గిరెడ్డి, రమణ, వడ్డే వెంకటేష్, ఎల్లయ్య, సుందర్ రాజు, రమేష్, చింటూ, భవాని, చంద్ర, నాగేష్, మద్ది, కృష్ణన్న పాల్గొన్నారు. అలాగే.. కర్నూలు అర్బన్ 38వ వార్డులోని సమతానగర్‌కు చెందిన 50 టీడీపీ కుటుంబాలు కార్పొరేటర్లు విక్రమ్‌సింహా రెడ్డి, సాంబశివరావు, శేషన్న ఆధ్వర్యంలో ఆదిమూలపు సతీష్, కోట్ల హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సీపీలో చేరారు. యువజన విభాగం జిల్లా కార్యదర్శి గిరి ప్రసాద్, రాము, ఖాజాబీ, నాగరాజు పాల్గొన్నారు.



కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, ఆదిమూలపు సతీష్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు

కల్లూరు: కల్లూరు అర్బన్ 36వ వార్డులోని పెద్దపాడు గ్రామానికి 50 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. ఆదివారం డిప్యూటీ మేయర్ రేణుక, శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఈశ్వర్, గిడ్డయ్య, లక్ష్మీనారాయణ, రాముడు, ఎస్సీ కాలనీ యూత్ 50 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి.

34వ వార్డులో..

కల్లూరు అర్బన్ 34వ వార్డు పరిధిలోని జంపాల శివయ్య నగర్‌కు చెందిన సుమారు 500 టీడీపీ కుటుంబాలు యువనేత కాటసాని శివనరసింహ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. జాషువా, విజయ్‌కుమార్, తిమోతి, మురళి, మధు, మద్దితో పాటు 500 కుటుంబాలు చేరాయి. కార్పొరేటర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.